# నంద్యాల-ప్రొద్దుటూరుకు డెమో ప్యాసింజరు రైలు

## జులై 31 నుంచి నడిపేందుకు సన్నాహాలు

**నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే:** నంద్యాల నుంచి ప్రొద్దుటూరుకు డెమో ప్యాసింజరు రైలు నడిపేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. నంద్యాల-ఎర్రగుంట్ల నూతన మార్గం కొద్ది రోజుల్లో పూర్తి కానున్న క్రమంలో ప్రొద్దుటూరు వరకు డెమో రైలును కొనసాగిస్తారు. ఈ మేరకు రైల్వే ఉన్నతాధికారులు నంద్యాల రైల్వేస్టేషన్ సాంకేతిక అధికారులకు ఈ అంశంపై సమాచారం ఇచ్చారు. అందుకు తగ్గ సిగ్నలింగ్ వ్యవస్థ, సిబ్బందికి శిక్షణ తదితర అంశాలపై దృష్టి సారించారు. జులై 31 నుంచి ఈ రైల్వే సర్వీసును ప్రారంభించనున్నట్లు తెలిసింది. కాగా అంతకంటే ముందు ఓ గూడ్స్ రైలును నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

USHODAYA DISTANCE COLLEGE

05 000